www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 20 ఆగస్టు 2023
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

ఉత్తమ సేవా అవార్డు గ్రహీతకు అభినందన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ సేవా అవార్డు అందుకున్న ఎన్. వరహాలబాబును శనివారం మంత్రి పినిపే విశ్వరూప్ తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా ప్రజా రవాణాశాఖలో ఆన్ లైన్ పాసింజర్స్ రిజర్వేషన్ సిస్టమ్ జిల్లా ఇంఛార్జిగా ఉత్తమ సేవలు అందించినందుకు గాను వరహాలబాబుకు ఈ అవార్డు దక్కిందని అన్నారు. తన సేవలను గుర్తించి అవార్డును పొందినందుకు జిల్లా యంత్రాంగానికి వరహాలబాబు కతజ్ఞతలు తెలియజేశారు.

వరహాలబాబును అభినందిస్తున్న మంత్రి విశ్వరూప్

కొబ్బరి ఆధారిత పరిశ్రమల స్థాపనకు కృషి

ప్రజాశక్తి-అమలాపురం

కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమల స్థాపన దిశగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. నేటి యాంత్రిక యుగంలో మానవులకు స్థానికంగా లభించే కొబ్బరి చిరుధాన్యాలతో తయారు కాబడే ఎడిబుల్ బిస్కెట్ టీ కప్పుల వినియోగంతో ఆరోగ్యంతో పాటు అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. శనివారం స్థానిక మెయిన్ రోడ్ లోని కెనరా బ్యాంకు బ్రాంచ్ పక్కన అనిత ఇండస్ట్రీస్ వారి ఎడిబుల్ బిస్కెట్, టీ కప్పు తయారీ పరిశ్రమను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమల స్థాపన దిశగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్థానికంగా తయారు చేసే ఎడిబుల్ బిస్కెట్ టీ కప్పులో టీ, లేదా పానీయాలను తాగిన పిదప తిని వేయవచ్చునని ఈ విధానం వల్ల ఇటు ఆరోగ్యానికి అటు ప్రకతిపరంగా ఎంతో శ్రేయస్కరమని తెలిపారు. ఈ కప్పు దాదాపు 20 నిమిషాల పాటు వేడిని తట్టుకుంటుందన్నారు. ఈ ఎడిబుల్ బిస్కెట్ టీ కప్పులను రాగి మొక్కజొన్న, గోధు మలు, వంటి చిరుధాన్యాలు, కోకోనట్ తదితర ఫ్లేవర్ తో తయారు చేయడం వల్ల పోషక హారంగా కూడా ఉపయోగ పడుతుందన్నారు. ఆరోగ్యరీత్యా కూడా ఎంతో మేలును చేకూర్చడంతో పాటుగా పర్యావరణహితంగా ఈ కప్పులు ఉన్నాయన్నారు. ప్రస్తుతం వాడుతున్న ప్లాస్టిక్ మరియు పేపర్ కప్పులకు బదులు ఎడిబుల్ బిస్కెట్ టీ కప్పులను ఉపయోగించడం అన్ని విధాల మేలు చేకూరుతుందన్నారు. పానీ యాలు వినియోగానికి ఈ ఎడిబుల్ బిస్కెట్ కప్పులు అన్ని విధాలుగా దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి బివి.రమణ, ఎల్డిఎం.ప్రసాదు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (బ్యాంకు లింకేజీ) డివిఎల్.అన్నపూర్ణ, అనిత ఇండస్ట్రీస్ పరిశ్రమ స్థాపకురాలు దానాల అనిత, తదితరులు పాల్గొన్నారు.

టీ కప్పు తయారీ పరిశ్రమను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్

చలో విజయవాడను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-మండపేట

సమాన పనికి సమాన వేతనం, ఆప్కాస్ వద్దు పర్మినెంట్ ముద్దు, సంక్షేమ పథకాలు అమలు చేయాలి తదితర డిమాండ్ల సాధనకు ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈ నెల 24న జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మునిసిపల్ కమిషనర్ టి.రాంకుమార్ కు సిఐటియు నాయకులు కామారపు నరేంద్ర కుమార్, కొండ, విజయ్, లావరాజు, రాజు, చిన్న, హేమలత, లక్ష్మిలు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పోరాటాలతోనే డిమాండ్లు సాధన సాధ్యమన్నారు. కార్యక్రమంలో పలువురు కార్మికులు పాల్గొన్నారు.

మునిసిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ర్యాగింగ్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలని అమలాపురం రెండో అదనపు జిల్లా జడ్జి వి. నరేష్ తెలిపారు. అమలాపురం రూరల్ మండలం భట్లపాలెం బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ పై శనివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా న్యాయమూర్తి నరేష్ పాల్గొన్నారు. విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్ చట్టాల గురించి అందులో ఉన్న పలు సెక్షన్ ల గురించి ఆయన వివరించారు. ముఖ్యంగా అమ్మాయిలకు ఉన్న హక్కుల గురించి వారికి వర్తించే చట్టాల గురించి అవగాహన కల్పించారు. భవిష్యత్తులో విద్యార్థులు ఏ విధమైన ర్యాగింగ్ సంబంధించిన విషయాలలో పాల్గొనరాదని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జెవిజి.రామారావు మాట్లాడుతూ తమ కళాశాల్లో ఏ విధమైన ర్యాగింగ్ కార్యకలాపాలు జరగవని, తమ కళాశాల ర్యాగింగ్ రహిత కళాశాల అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎఒ జక్కం వెంకట కృష్ణారావు, యాంటీ ర్యాగింగ్ కమిటీ కోర్డినేటర్ శేషారావు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్స్ కరాటం రవిసుధీర్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అవగాహనా సదస్సు

రామచంద్రపురం: ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టాలని జూనియర్ సివిల్ జడ్జి వి నాగేశ్వర రావు నాయక్ అన్నారు. స్థానిక బిఎస్ఎన్ కళాశాలలో శనివారం మండల న్యాయ సాధికారత సంస్థ ఆధ్వర్యంలో ర్యాగింగ్ పై విద్యార్థులతో అవగాహన సమావేశాన్నినిర్వహించారు. రాగింగ్ వల్ల విద్యార్థులు ఎలా నష్టపోతారో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీనియర్ న్యాయవాది కె.రామచంద్రరావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లి మురళీమోహన్, వెంకటరమణ, వాడ్రేవు సాయి ప్రసాద్ కళాశాల ప్రిన్సిపాల్ బాలాజీ, ఎ.ఒ. సత్యనారాయణ మూర్తి, న్యాయవాదులు పి.వి.ఎస్. జానకి, పిల్లా పద్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

ప్రజాశక్తి-మండపేట

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని డిఇఒ కమల కుమారి అన్నారు. మండలంలోని ఏడిద జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను డిఇఒ కమల కుమారి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం, సిలబస్ పూర్తి చేయడం తదితరాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు లక్ష్యాన్ని దష్టిలో పెట్టుకుని చదువుకోవాలన్నారు. 3,4,5 తరగతుల విద్యార్థులందరికీ చదవడం రాయడం చతుర్విధ ప్రక్రియలపై దృష్టి సారించేలా శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈమె వెంట మండల విద్యాశాఖ అధికారులు నాయుడు రామచంద్రరావు, ఎం.సోమిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముంగర వెంకట్రాజు ఉన్నారు.

శాస్త్రీయ అభివృద్ధి మానసిక వికాసానికి నాంది కావాలి

శాస్త్రీయ అభివృద్ధి మానసిక వికాసానికి నాంది కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం కమల కుమారి అన్నారు. శనివారం స్థానిక శ్రీ గౌతమి మున్సిపల్ ఉన్నత పాఠశాల నందు ఎపి రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో హిరోషిమా నాగ సాకి డే బహుమతి ప్రధానోత్సవ సభ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభావళి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా విజేతలకు కమల కుమారి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి గిరజాల విఎస్ సుబ్రహ్మణ్యం, జిల్లా ఇంక్లూజు ఎడ్యుకేషన్ ఆఫీసర్, అసిస్టెంట్ మానట రింగ్ ఆఫీసర్ సత్యనారాయణ, రాంబాబు, జిల్లా ఎకడమిక్ కోఆర్డినేటర్ బ్రహ్మానందం, మండల విద్యాశాఖ అధికారులు నాయుడు రామచంద్రరావు, సోమిరెడ్డి, రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి జిల్లా రిసోర్స్ పర్సన్ మేక రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డిఇఒ కమలకుమారి

హెచ్‌ఆర్ పాలసీ అమలుకు వినతి

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ (సిఐటియు) పిలుపు మేరకు రాష్ట్రములో అన్ని నియోజక వర్గాల శాసన సభ్యులు, మంత్రులకి జిఒ నెంబర్ 36, హెచ్ ఆర్ పాలసీ అమలు వెంటనే చేయాలని కోరుచూ శనివారం జిల్లా వ్యాప్తంగా సిఐటియు నాయకులు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ నివాసంలో ఆయనకి వినతి పత్రం సమర్పించారు . మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు సిఎం దృష్టి కి తీసుకొని వెళతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సహకార సంఘాలు ఉద్యోగుల యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు యర్రంశెట్టి రామచంద్రరావు, కమిటీ సభ్యులు ఎఎస్.ప్రకాష్, ఆకుల సూర్య భాస్కర రావు, సలాది గణేశ్వర రావు, తోరం దొరాబ్జి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి విశ్వరూప్ కు వినతిపత్రం అందజేస్తున్న సహకార సంఘం ఉద్యోగులు

వాకలగరువు సర్పంచ్‌కు పరామర్శ

ప్రజాశక్తి-అంబాజీపేట

ఇటీవల పాముకాటుకు గురై అమలాపురం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వాకలగరువు సర్పంచ్ మద్దింశెట్టి సుబ్బారావు(దొరబాబు) ను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచ్ ల సమాఖ్య అధ్యక్షురాలు మాచవరం సర్పంచ్ నాగాబత్తుల శాంతాకుమారి సుబ్బారావు శనివారం పరామర్శించారు.ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు తొండవరం సర్పంచ్ పేరాబత్తుల రామలింగరాజు పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

యాత్రికులతో కిక్కిరిసిన 'వాడపల్లి'

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం శనివారం యాత్రికలతో కిక్కిరిసింది. తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి యాత్రికులు తరలివచ్చారు. యాత్రి కులకు ఇబ్బందులు తలెత్తకుండా ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ధర్మకర్తల మండలి, ఆలయ ఇఒ ఎం. సత్యనారాయణ రాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్వామివారికి రూ. 28లక్షల9వేల6వందల70 ఆదాయం సమకూరింది.

సత్కరిస్తున్న మండల సర్పంచ్‌ల సమాఖ్య

నగరం ఎస్ఐ సురేష్‌కు సత్కారం

ప్రజాశక్తి - మామిడికుదురు

నగరం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన పి.సురేష్ ను మామిడికుదురు మండల సర్పంచ్ ల సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం పలువురు సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ సమాఖ్య తరఫున ఎస్ఐకు పూలమాలలు వేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షులు అడబాల తాతకాపు, ఉపాధ్యక్షులు చెల్లుబోయిన శివరామ సుబ్రహ్మణ్యం, సుందరనీడి చిన్ని,అల్లు విజయలక్ష్మి సురేష్,గుబ్బల దుర్గా పండు,మద్దాల ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి - అంబాజీపేట

ప్రకృతి వ్యవసాయం చేసే ఎస్సి రైతులకు పిఎం ఎజెఎవై పథకం ద్వారా విత్తనాలను శనివారం ముక్కామలలో రైతులకు సర్పంచ్ బండారు వెంకటలక్ష్మి పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసేలా రైతులు చైతన్యవంతం కావాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పీఆర్ పి జనుపల్లి నాగవేణి, ఐసిఆర్ పికె.మల్లేశ్వరి, ఎం. సరితలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఒక సర్పంచ్ ఆరు వార్డు సభ్యులకు ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ప్రశాం తంగా సజావుగా ముగిసిందని ఫలితాలు కూడా వెలువడ్డాయని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. శనివారం అంబాజీపేట మండల పరిధిలో మాచవరం 13వ వార్డు సభ్యుని ఎంపిక సంబంధించిన పోలింగ్ కేంద్రాన్ని ఆయన ఏర్పాట్లను పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ కు సంబంధించి భారికేటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఏర్పాటు చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు .ఇటీవల ప్రభుత్వం గ్రామ సర్పంచులు వార్డు సభ్యులు సాధారణ ఖాళీలు నింపుటకై ఎన్నికల నోటిఫికేషన్ ఈనెల ఆరో తేదీన జారీ చేసిందన్నారు. ఈ మేరకు ఎన్నికల నిర్వహణకు పంచాయతీ యంత్రాంగం సన్నద్ధమై నోటిఫికేషను జారీ చేయగా జిల్లాలో రెండు సర్పంచులు 21 వార్డ్ మెంబర్లుకు గాను ఒక సర్పంచ్, 15 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా గ్రామస్తులు ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఇక మిగిలిన ఒక సర్పంచి, ఆరు వార్డు సభ్యులకు గాను పోలింగ్ ప్రక్రియ చేపట్టారని తెలిపారు.వాటిలో రామచంద్రపురం మండలం ఓదుర్రు సర్పంచి పదవికి, అంబాజీపేట మండలం మాచవరం గ్రామ 13వ వార్డుకు ఐ.పోలవరం మండలం టి.కొత్తపల్లి మూడో వార్డుకు, మండపేట మండలం తాపేశ్వరం 14వ వార్డుకు, ఆత్రేయపురం మండలం ర్యాలి ఒకటో వార్డుకు, అల్లవరం మండలం కొమరగిరిపట్నం నాలుగో వార్డుకు, రావులపాలెం మండలం ఊబలంక మూడో వార్డుకు శనివారం పోలింగ్ నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి. మంగాదేవి, ఎంపిడిఒ కె.సత్యనారాయణ మూర్తి, ఇఒపిఆర్డి బి. మమత, మండల గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలు వీరే..

అంబాజీపేట మండలం మాచవరం గ్రామపంచాయతీ 13వ వార్డు జనసేన పార్టీ బలపరిచిన మట్టపర్తి వెంకటేశ్వరరావు 35 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. మండపేట మండలం తాపేశ్వరం పంచాయతీ 14 వ వార్డు మెంబర్ గా వైసిపి అభ్యర్థి మేడిశెట్టి వీరేంద్ర 13 ఓట్లతో విజయం సాధించారు. ఉప్పలగుప్తం మండలం కూనవరం పంచాయితీ 7 వ వార్డులో జనసేన పార్టీ అభ్యర్థి పెయ్యల మంగ ఏకగ్రీమైంది. ఐ.పోలవరం మండలం టి.కొత్తపల్లి గ్రామపంచాయతీ 3వ వార్డుకు జరిగిన ఎన్నికల్లో వైసిపిబలపరిచిన అభ్యర్థి గుత్తాల జ్యోతి 104 ఓట్లతో విజయం సాధించారు. మెత్తం 425 ఓట్లు కు గాను గుత్తాల జ్యోతి 185 ఓట్లు సాధించగా, ప్రత్యర్థి జనసేన బలపరిచిన అభ్యర్థి సవరపు వెంకటరమణ 81 ఓట్లు సాధించారు. కాట్రేనికోన మండలంలో మూడు పంచాయతీలకు సంబంధించి నాలుగు వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. బంటుమల్లి గ్రామం ఒక వార్డుకు పలివెల నాగ దుర్గాలక్ష్మి (వైసిపి), కొప్పిగుంట గ్రామ పంచాయతీలో ఒక వార్డు కొప్పిశెట్టి దుర్గ(వైసిపి). కాట్రేనికోన రెండు వార్డులకుగాను ఓ వార్డు శ్రీవత్సవాయ సాయిబాబా రాజు(టిడిపి), మరో వార్డు నుండి గెడ్డం నాగశేష మునీంద్ర కుమారి(వైసిపి)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో పంచాయతీ 1వవార్డుకి జరిగిన ఎన్నికల్లో 125 ఓట్లు మెజారిటీతో వైసిపి అభ్యర్థి పేరిచర్ల కిషోర్ వర్మ పై జనసేన పార్టీ అభ్యర్థి సుతారపు బాల సుబ్రహ్మణ్యం విజయం సాధించారు.

తాపేశ్వరం 14వ వార్డులో..

మండపేట: మండలంలోని తాపేశ్వరం పంచాయతీలో 14వ వార్డు ఉప ఎన్నిక శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగింది. మేడిశెట్టి వీరేంద్రకు గౌను గుర్తు, పెంకే కనకలింగేశ్వరరావుకు ప్రెషర్ కుక్కర్ గుర్తులను కేటాయించారు. ఈ వార్డు పరిధిలో మొత్తం 507 మంది ఓటర్లు ఉండగా 372 ఓట్లు పోలయ్యాయి. ప్రెసర్ కుక్కర్ గుర్తుకు 178 ఓట్లు రాగా గౌను గుర్తుకు 191 ఓట్లు రాగా 3 ఓట్లు చెల్లుబాటు కాలేదు. 13 ఓట్లు మెజారిటీతో మేడిశెట్టి వీరేంద్ర ఎన్నికయ్యారు. ఎన్నికల, మండల అభివద్ధి అధికారి ఐదం రాజు, స్టేజ్ 2 ఆఫీసర్ జి.భీమారావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు నియామక పత్రం అందజేశారు.

ర్యాలి 1వ వార్డులో..

ఆత్రేయపురం: మండలంలోని ర్యాలి గ్రామ పంచాయతీ ఒకటో వార్డు ఎన్నికలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం ఎన్నికల ప్రక్రియను ఆర్డిఒ మేరుగ ముక్కంటి, తహశీల్దార్ డివిఎస్.అనిల్ కుమార్ ఎంపిడిఒ నాతి బుజ్జి, సిఐ రజనీ కుమార్, ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు. మొత్తం 666 ఓట్లకుగాను 486 ఓట్లు పోల్ కాగా, అందులో పేరిచెర్ల కిషోర్ వర్మ 180 ఓట్లు రాగా, తుటారపు బాలసుబ్రహ్మణ్యం 305 ఓట్లు రావడంతో విజయం సాధించారు. ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ స్థానిక బులిరేవు ప్రాధమిక పాఠశాలలో పోలింగ్ నిర్వహించారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ నిర్వహించారు.

మాచవరంలో ఎన్నికల నిర్వహణను పరిశీలిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

టి.కొత్తపల్లి 3వవార్డులో..

ఐ.పోలవరం: టి.కొత్తపల్లి గ్రామ పంచాయితీ 3వ వార్డుకు శనివారం ఎన్నికలు నిర్వహించారు. ఉదయం 7గంటల నుండి 1గంట వరకు ప్రశాంతగా జరిగింది.మధ్యాహ్నం 2గంటల నుండి ఎన్నికల అధికారు ఓట్లు లెక్కింపు చేపట్టినారు.మొత్తం పోలైన ఓట్లు 268.గుత్తా ల జ్యోతి 185ఓట్లు తో విజయం సాధించగా,సవరపు వెంకట రమణకు 81 ఓట్లు,రెండు ఓట్లు చెల్లని ఓట్లుగా ఎన్నికల అధికారులు ధ్రువీకరించారు.

ఓదూరు ఉప ఎన్నికల్లో సర్పంచ్‌గా విమలకుమారి గెలుపు

రామచంద్రపురం: రామచంద్రపురం నియోజకవర్గంలోని ఓదూరు గ్రామపంచాయతీకి శనివారం జరిగిన ఉప ఎన్నికలలో వింజమల్ల విమల కుమారి సర్పంచ్‌గా గెలుపొందారు. గ్రామంలో మొత్తం 1793 ఓటర్లు ఉండగా 1149 ఓట్లు పోలయ్యాయి వీటిలో విమల కుమారికి 716 ఓట్లు రాగా బుంగ బుల్లమ్మ కు 380 ఓట్లు పోలయ్యాయి మొత్తం నలుగురు ఈ ఎన్నికల్లో పోటీ చేయగా తాతపూడి గంగాభవానికి 34 ఓట్లు కోణాల అనంతలక్ష్మికి ఒక ఓటు పోలయ్యాయి. దీంతో 335 ఓట్ల మెజారిటీతో వింజమల్ల విమల కుమారి విజేతగాఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో 14 ఓట్లు చెల్లనివి కాగా మూడు ఓట్లు నోటాకు పోలయ్యాయి.

పంచాయతీ కార్యదర్శి పై చర్య తీసుకోవాలి

అమలాపురంరూరల్: రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ ఉప ఎన్నికలు జరుగుతున్న తరుణంలో అమలాపురం రూరల్ మండలం సవరప్పాలెం 3వ వార్డు ఉప ఎన్నిక జరిపించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పంచాయతీ అధికారిపై చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికి చెందిన విద్యావంతుడు పరమట చిట్టిబాబు శనివారం జిల్లా పంచాయతీ అధికారి కి వినతి పత్రం అందజేశారు.

ఊబలంక 3వ వార్డులో..

రావులపాలెం: రావులపాలెం మండలం ఊబలంక గ్రామ పంచాయతీ 3వ వార్డు ఉప ఎన్నిక జరిగింది. ఈ ఉప ఎన్నిక నందు మొత్తం 415 ఓట్లు పోల్ అవ్వగా కొవ్వూరి సాయి లక్ష్మికి - 266 ఓట్లు నమోదు అయ్యి 123 ఓట్ల తేడాతో విజయం సాధించారు. సమీప ప్రత్యర్థి పడాల రంగా రెడ్డి-143 ఓట్లు నమోదు కాగా (6 చెల్లని ఓట్లు) వచ్చాయి. వైసిపి అభ్యర్థి కొవ్వూరి సాయి లక్ష్మికి అధికారులు ఎన్నిక ధ్రువ



వీరేంద్ర(తాపేశ్వరం)

జ్యోతి (టి.కొత్తపల్లి)

ఓదూరు సర్పంచ్ గా గెలుపొందిన అభ్యర్థికి ధ్రువీకరణ పత్రం అందిస్తున్న దృశ్యం

సాయిలక్ష్మి(ఊబలంక)

గ్రామస్తులతో పిల్లి సూర్యప్రకాష్

వెంకటాయపాలెంలో సూర్యప్రకాష్ పర్యటన

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో దిగనున్న ఎంపీ బోస్ తనయుడు పిల్లి సూర్యప్రకాష్ గ్రామాల్లో పర్యటనను కొనసాగిస్తున్నారు. మండలం లోని వెంకటాయపాలెం, కుందాలమ్మ చెరువు గ్రామాల్లో పిల్లి సూర్యప్రకాష్ పర్యటించి గ్రామస్తుల మద్దతు కోరారు. ఆయా గ్రామాల్లో సమస్యలను ఆయన తెలుసుకున్నారు. గ్రామ పెద్దలు, అభిమానులు బాణసంచా కాల్చుతూ పూలమాలలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు యువజన సంఘం సభ్యులు బోస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చంద్రబాబు వ్యాఖ్యలకు మంత్రి విశ్వరూప్ ఖండన

ప్రజాశక్తి-అమలాపురం

రైతులు వద్ద నుంచి కనీసం టీ తాగినట్లు నిరూపిస్తే శాశ్వతంగా రాజకీయాల నుండి వైదొలుగుతాననీ మంత్రి విశ్వరూప్ అన్నారు. శుక్రవారం అమలాపురంలో ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి విశ్వరూప్ ఖండించారు. శనివారం మంత్రి విశ్వరూప్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి అమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ అయితాబత్తుల ఆనందరావు చేసిన వ్యాఖ్యల పట్ల మాట్లాడే స్థాయి తనది కాదని విశ్వరూప్ అన్నారు.. 14 ఏళ్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగజారి మాట్లాడారని అన్నారు.అమలాపురం నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ నిమిత్తం 47 ఎకరాల స్థలాన్ని రైతుల వద్ద కొనుగోలు చేయడం జరిగిందనీ ఎవరు వద్ద తన అనుచరులు గాని తాను గాని ఒక్క రూపాయి అవినీతికి పాల్పడితే నిరూపించాలని సవాల్ విసిరారు. తాను ఎవరి దగ్గరైనా లంచాలు తీసుకుంటే మీరు నిరూపిస్తే రాజకీయాలని శాశ్వతంగా తప్పుకుంటానని మీడియా వద్ద తెలిపారు. అల్లవరం మండలం బోడస కుర్రు టిట్కో భవనాల కేటాయింపులు అవకతవకలు జరిగాయని మున్సిపల్ సమావేశంలో చర్చకు వచ్చిన మాట వాస్తవమేనని తాను జిల్లా కలెక్టర్ కి ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని ఆదేశించానన్నారు. అనర్హులు కి ఇల్లు ఇచ్చినట్లయితే వారిపై తప్పకుండా చర్యలు ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తుని నియోజకవర్గ వైసిపి పార్టీ పరిశీలకుడు చెల్లుబోయిన శ్రీనివాసరావు, రాజుల పూడి భాస్కరరావు, తదితరులున్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లా ప్రొఫెషనల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని అమలాపురంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమలాపురం పట్టణ సిఐ. దుర్గా శేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక గడియార స్తంభం సెంటర్ నందు జెండా ఆవిష్కరించి అనంతరం కెమెరా సష్టి కర్త డాగురే కి చిత్ర పటానికి పూలమాల తో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల ఐక్యతను కొనియాడారు. స్థానిక ఫొటోగ్రాఫర్లందరూ ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ తమ తోటి ఫొటోగ్రాఫర్ల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు వారికి జిల్లా అసోసియేషన్ తోడుగా ఉంటుందని భరోసా కల్పించడం అభినందనీయమన్నారు. డాగురే సురక్ష యోజన పథకం ఏర్పాటు చేసుకోవడం మంచి పరిమాణమన్నారు. అనంతరం అమలాపురంలో ఇటీవల మరణించిన కెవిఆర్ స్టూడియో రాజు కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.**మామిడికుదురు:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మామిడికుదురు సెంటర్లో శనివారం మండల ఫొటోగ్రాఫర్స్ మరియు వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో కెమెరా సష్టికర్త టాయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అప్పన్న రామకష్ణ, ఎ.పుల్లారావు, తోలేటి బాబి, బి. రవి,ఎం.అభిమన్యు, కె. ఉమామహేశ్వరరావు, వి. వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

శాశ్వత అన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి శాశ్వత అన్నదాన నిధికి హైదరాబాద్ వాసులు కడలి నూకయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వీర వెంకట గోపాలకృష్ణ భారతి దంపతులు శనివారం ఆన్లైన్ ద్వారా రూ.50,116 విరాళం పంపినట్లు ఆలయ సహాయ కమిషనర్ బి. మాధవి తెలిపారు. అమలాపురం వాసులు ఆశపు సత్య సుకుమార్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు వాఘ్యేశ్వరరావు అనంతలక్ష్మి దంపతులు శాశ్వత అన్నదాన ట్రస్ట్ కు రూ. 10,116 విరాళం ఇచ్చారన్నారు.దాత దంపతులకు ఆలయ చైర్మన్చిట్టూరి రామకృష్ణ స్వామివారి చిత్రపటంఅందజేశారు.

బాల బాలాజీ ఆలయానికి శనివారం రూ.2,75,632 ఆదాయం సమకూరిందని సహాయ కమిషనర్ జి.మాధవి తెలిపారు.

నేరాలు ఘోరాలు

సారా కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లులో ఎస్ఇబి సిఐ ఇటివి.సత్యనారాయణ ఆదేశాల మేరకు శనివారం చోదాలు జరిపారు. చాగల్లుకు చెందిన డి.కృష్ణబాబును సారి కేసులో అదుపులోకి తీసుకున్నారు. స్థానిక తహశీల్దారు ఎదుట హాజరు పరచి బైండోవర్ చేసినట్లు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్క్మి జి.బసంతి సిబ్బంది పాల్గొన్నారు.

గ్రావెల్ లోడుతో లారీ బోల్తా

ప్రజాశక్తి-కాట్రేనికోన

మండల పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న గొరగనమూడి, లక్ష్మీవాడ రహదారిపై గ్రావెల్‌తో వెళుతున్న లారీ బెర్మ్ దిగబడటంతో అదుపు తప్పి పక్కనే ఉన్న పంట కాలువలోకి బోల్తా కొట్టింది. శనివారం మధ్యాహ్నం జరిగిన ఈ సంఘటనలో డ్రైవర్, క్లీనర్‌లు ప్రమాదాన్ని గ్రహించి దూకేయడంతో ప్రాణాలతో బయట పడ్డారు. ప్రస్తుతం ఈ రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. దీనికి అవసరమైన గ్రావెల్ తరలిస్తుండగా ఈప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. బెర్మ్ నిర్మాణంలో కాలువలో మట్టిని వాడటంతో పాటు ఇప్పటికే అనేక అవినీతి ఆరోపణలు ఈ రోడ్డు నిర్మాణంలో చోటు చేసుకున్నాయనటానికి బెర్మ్ దిగబడి లారీ బోల్తా కొట్టడమే సాక్ష్యంగా నిలిచింది.

చోరీ కేసులో ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-కాట్రేనికోన

ఈ నెల 16న తెల్లవారు జామున కాట్రేనికోన పంచాయతీ శివారు వేట్లపాలెం, సత్తెమ్మచెట్టు పరిసర ప్రాంతాలలో చెరువుల వద్ద ఏర్పాటు చేసుకున్న మూడు మోటార్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని మోటార్ యజమానులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు కాట్రేనికోన ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. కేసు దర్యాప్తులో భాగంగా కాట్రేనికోన గ్రామ శివారులో అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు యువకులను ఒక ఆటోతో సహా అదుపులోకి తీసుకొని విచారించామని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. నిందితుల వద్ద అపహరించిన మూడు మోటార్ ఇంజన్‌లు, ఆటో స్వాధీనం చేసుకుని వారిని అరెస్ట్ చేసామన్నారు. ఈ కేసును ముమ్మిడివరం సిఐ ఎన్.కొండయ్య పర్యవేక్షణలో, కాట్రేనికోన ఎస్ఐ టి.శ్రీనివాస్ దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

వాహనం ఢీకొని యాచకుని మృతి

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్ , కిర్లంపూడి

గుర్తు తెలియని వాహనం ఢీకొని యాచకుడు మృతి చెందిన సంఘటన శనివారం బూరుగుపూడిలో చోటు చేసుకుంది. కిర్లంపూడి ఎస్ఐ ఉమామహేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం మతిస్థిమితం లేని యాచకుడు నెల రోజుల నుంచి కృష్ణవరం, బూరుగుపూడి మధ్య తిరుగుతున్నాడు. శనివారం దయం బూరుపూడి జాతీయ రహదారి దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనగా అతని శరీరం నుజ్జు నుజ్జయింది. దీంతో పోస్టుమార్టం నిమిత్తం ప్రభుతాసుపత్రికి తరలించినట్టు ఎస్ఐ తెలిపారు.

శంకుస్థాపన చేస్తున్న ప్రతినిధులు

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-అన్నవరం (తొండంగి)

తొండంగి మండలం రావికంపాడులో అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి శనివారం లైఫియస్ ప్లాంట్ హెడ్ భాస్కరరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ మేడిశెట్టి సుబ్బారావు మాట్లాడుతూ తమ గ్రామ అవసరాల కోసం అరబిందో ఫార్మా రూ.50 లక్షల అంచనాతో కమ్యూనిటీ హాలు నిర్మించి ఇస్తున్నందుకు అరబిందో ఫార్మా ఫౌండేషన్ డైరెక్టర్ కె.నిత్యానంద రెడ్డి, ఫార్మా ఎండీ పి.శరత్‌చంద్రరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెల్నాటి చంద్రరావు, అరబిందో సిబ్బంది పాల్గొన్నారు.

డ్వాక్రా యానిమేటర్ల చేతివాటం

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలో డ్వాక్రా యానిమేటర్ల అక్రమాలపై పలువురు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మురారి గ్రామంలో యానిమేటర్లు అక్రమాలకు పాల్పడ్డారని డ్వాక్రా మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎపిఎం సన్యాసిరావు మాట్లాడుతూ గ్రామంలో దేవి గ్రూపు సభ్యులు మురారి బ్యాంక్ ఆఫ్ బరోడాలో 2022 ఫిబ్రవరిలో రూ.పది లక్షల రుణం తీసుకున్నారని, అదే గ్రూపు సభ్యుల పేరుతో గ్రూపు సభ్యులకు తెలియకుండా 2022 ఆగస్టులో రాజానగరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రూ.10 లక్షల రుణం ఇద్దరు యానిమేటర్లు తీసుకున్నారన్నారు. గతంలో రాజానగరం ఎస్‌బిఐలో దేవి గ్రూపు ఉండేదని, మురారి గ్రామానికి రాజానగరం దూరంగా ఉంటుందని, సొంత గ్రామమైన మురారి బ్యాంక్ ఆఫ్ బరోడాలో దేవి గ్రూపును మార్చారన్నారు. ఇదే అదునుగా యానిమేటర్లు ఇద్దరు రాజానగరం స్టేట్ బ్యాంకులో రుణం తీసుకున్నారన్నారు. బాకీ చెల్లించాలని ఎస్‌బిఐ నుంచి దేవి గ్రూపు సభ్యులకు ఫోన్ రావడంతో విషయం తెలిసిందన్నారు. దీంతో యానిమేటర్లను పూర్తిగా ఆ బాకీ కట్టాలని ఆదేశించామన్నారు.

గద్దర్‌కు పలువురి ఘన నివాళి

ప్రజాశక్తి -కరప

ప్రజా గాయకుడు, గద్దర్ మరణం బడుగు బలహీన వర్గాలకు తీరనిలోటని మండల అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షుడు చిన్నం వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ఏర్పాటు చేసిన గద్దర్ సంతాప సభలో వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొని ఘనంగా నివాళ లర్పించారు. వేళంగి గ్రామ సర్పంచ్ నీలిమ రాజేష్, కరప గ్రామ సర్పంచ్ సాదే ఆశాజ్యోతి లోహిదాస్, మాత అప్పారావు, జి.భావరం సర్పంచ్ రొక్కాల గనిరాజు, మారెళ్ల వెంకటరమణ, సాదే వీరరాఘవులు, వజ్రపు కామేశ్వరరావు, శుభమహేశ్వం రావు, సోనీ, కిషోర్, నూకరాజు నివాళులర్పించారు.

నేతల మాటలు.. వరాల మూటలు..

గోదారి గలగలలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన ప్రకటనపై జిల్లాలోని కార్మికుల్లో మిశ్రమ స్పందన వ్యక్తం అవుతుంది. 2019 ఎన్నికలకు ముందు పాదయాత్రలో భాగంగా జిల్లాకు చేరుకున్న అప్పటి ప్రతిపక్ష నేత ప్రస్తుతం ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి తాను అధికారంలోకి రాగానే కాంట్రాక్ట్ కార్మికులందరినీ క్రమబద్ధీకరణ చేస్తానంటూ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లకు ఆ హామీ కార్యరూపం దాల్చేందుకు ఎట్టకేలకు శ్రీకారం చుట్టారు. తాజాగా 2014 జూన్ రెండవ తేదీని పరిగణలోకి తీసుకుని క్రమబద్ధీకరణ చేస్తామన్నారు. ఈ నిర్ణయం కాంట్రాక్టు కార్మికులను కలవరానికి గురి చేస్తోంది. ప్రభుత్వం ఎప్పటికైనా తమను క్రమబద్ధీకరణ చేస్తుందనే గంపెడు ఆశతో వేలాదిమంది ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో వివిధ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నామ మాత్రపు వేతనాలతో బతుకీడ్చుతున్నారు. అటువంటి వారి సేవలను గుర్తించాల్సిన ప్రభుత్వం భిన్నంగా వ్యవహరించడం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ సంఘాలు గత కొంతకాలంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్న విషయం విదితమే. అత్యధిక సంఖ్యాకులుగా ఉన్న ఉపాధ్యాయులు ఇప్పటికీ దశలవారీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నారు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా 2019 ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చిన వైసిపి గత నాలుగేళ్లుగా ఉద్యోగ వర్గాలను విస్మరించడమే ఈ దుస్థితికి కారణమని తెలుస్తోంది. తాజాగా ప్రకటించిన క్రమబద్ధీకరణ ఆమోదయోగ్యమే అయినప్పటికీ కట్ ఆఫ్ తేదీని ప్రకటించడంపై వ్యతిరేకత వ్యక్తం చేస్తోంది. ప్రభుత్వం ఇప్పటికైనా సానుకూలంగా స్పందించి కాంట్రాక్టు కార్మికుల ఆకాంక్షలకు అనుగుణంగా డిసెంబర్ 31 2022 నాటికి సర్వీస్ లో ఉన్న వారందరినీ క్రమబద్ధీకరించాలని డిమాండ్ ముందుకొస్తుంది. లేనిపక్షంలో కాంట్రాక్టు కార్మికుల నుంచి కూడా ప్రభుత్వానికి వ్యతిరేకత తప్పదని సంకేతాలు వినిపిస్తున్నాయి.

వ్యవసాయ రంగమే కేంద్రంగా వరాల జల్లు

వ్యవసాయ రంగనాయక కేంద్రంగా అధికార ప్రతిపక్ష నేతలు వరాల జల్లు కురిపించడం జిల్లా రైతులలో మిశ్రమ స్పందన వ్యక్తం అవుతుంది. నాలుగేళ్లుగా వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బ తినడమే కారణమని తెలుస్తోంది. ప్రధానంగా కోనసీమ కొబ్బరి పంటకు శ్రావణమాసం వచ్చినప్పటికీ ధరలు ఆశాజనకంగా లేవు. కోనసీమ కొబ్బరి రైతులను నిరాశకు గురిచేస్తుంది. కురిడి గండేరా గటకట రెండు రకాల కాయలకు వెయ్యికి రూ.11 వేల నుంచి రూ.12,000 ధర మించడం లేదు. 1000 కొబ్బరికాయల ధర రూ.8 వేలు మించడం లేదు. కురిడీ కాయలకు రూ.18000 ధర లభిస్తే గాని గిట్టుబాటు కాదని రైతులు చెబుతున్నారు కొబ్బరికాయలకు కనీసం 10,000 అయినా చెల్లిస్తే కొంతమేర కోలుకుంటామని రైతుల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాల్వల ఆధునీకరణ లేకపోవడంతో శివారు పంటలు బిల్లుగా మారుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ అన్నం గిన్నెగా ప్రఖ్యాతిగాంచిన గోదావరి జిల్లాలో వరి రైతులు అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటున్నారు. ప్రతిపక్ష నేత, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు కోనసీమలో రెండు రోజులు పాటు పర్యటించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో స్థానిక రైతాంగం తమ గోడు వెలిబుచ్చారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఇటీవల కాలంలో అధికార ప్రతిపక్ష పార్టీల అధినేతలు ముమ్మరంగా పర్యటనలు నిర్వహిస్తున్నారు. రైతు పక్షపాతం అని చెబుతూనే అధికార పార్టీ రైతులకు ప్రయోజనం కల్పించే పథకాలకు స్వస్తి పలికిందని, తాజాగా ప్రతిపక్ష నేత చంద్రబాబు సైతం రైతులను రాజు చేస్తానంటూ వరాల జల్లు కురిపించడంపై మిశ్రమ స్పందన వ్యక్తం అవుతుంది. కాపు నేస్తం పథకం కార్యక్రమాలు ఈ వారంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా కేంద్రం అన్నారు. నిడదవోలులో జరిగే ఈ సభకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో అత్యధిక మంది ప్రజల ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగానికి భరోసా కల్పిస్తారా అనే ఆశ వ్యక్తం అవుతుంది.

ఘనంగా స్వాతంత్ర దినోత్సవాలు

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అబ్బురపరిచాయి. తూర్పు గోదావరి, కోనసీమ, కాకినాడ మూడు జిల్లాల కేంద్రాల్లో వేడుకల ఈ కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థల, వాణిజ్య సముదాయాల్లోనూ మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. జిల్లా కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు హాజరై గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వాతంత్ర సమర స్ఫూర్తి మరోసారి గుర్తుకు వచ్చేలా చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను వివరించేలా ఆయా శాఖలు నిర్వహించిన శకటాలు అలరించాయి. అదేవిధంగా వివిధ రంగాలలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులను, ప్రముఖులను గుర్తించి వారికి ప్రశంసా పత్రాలు అందజేసి ప్రశంసించారు.

ఏరియా డెవలప్‌మెంట్ ప్లాన్‌తో సమగ్రాభివృద్ధి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా ప్రతి సచివాలయ పరిధిని యూనిట్‌గా తీసుకుని ఏరియా డెవలప్మెంట్ ప్లాన్ రూపొందిస్తున్నట్టు నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు చెప్పారు. శనివారం ఆయన కాకినాడ నగరంలోని టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన వివిధ అంశాలపై క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. నిర్మాణాలు పూర్తి చేసుకున్న భవనాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీ, రహదారులు, డ్రైనేజీల నిర్మాణం కోసం అవసరమైన చోట్ల టిడిఆర్ బాండ్ల మంజూరుకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. డ్రైనేజీ నిర్మాణంలో భాగంగా పావురాల తూము ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా ఉన్న స్థలాలకు మాత్రమే టిడిఆర్ బాండ్లను జారీ చేస్తామని స్పష్టం చేశారు. ఆయా ప్రాంతాల్లో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా రహదారులు డ్రైనేజీల నిర్మాణాన్ని క్రమ పద్ధతిలో నిర్వహించేందుకు ఏరియా డెవలప్మెంట్ ప్లాన్ విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగానే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఏరియా డెవలప్మెంట్ ప్లాన్‌ను రూపొందిస్తారని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ పూర్తయితే ఆయా సచివాలయ పరిధిలో వాస్తవ పరిస్థితి తెలుస్తుందని, దానినిబట్టి భవిష్యత్తులో చేపట్టే అభివృద్ధి పనులను ప్రణాళికా బద్ధంగా నిర్వహించే వీలుంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట డిప్యూటీ సిటీ ప్లానర్ హరిదాసు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ నాగశాస్త్రులు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న కమిషనర్

బ్యాడ్మింటన్ క్రీడాకారునికి చేయూత

ప్రజాశక్తి-కాకినాడ

వరల్డ్ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు పలువురు చేయూత అందించారు. కాకినాడ జిల్లా నుండి ఈ పోటీలలో పాల్గొని విజయంతో తిరిగి రావాలని కోరుతున్నారు. సౌత్ కొరియాలోని జియోంజు నగరంలో సెప్టెంబర్ 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు వరల్డ్ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీలలో కాకినాడ జిల్లా నుండి పాల్గొనే పడాల వెంకట జగన్నాథ్, దాసరి సునీల్ కుమార్‌కు ద్వారంపూడి చారిటబుల్ ట్రస్ట్ అధినేత ద్వారంపూడి వీరభద్రారెడ్డి రూ.30 వేలు, ఆఫీసర్స్ క్లబ్ ప్లేయర్స్ రూ.20 వేలు జగన్నాథ్ (జగన్)కు అందజేశారు. ఈ సందర్భంగా ద్వారంపూడి వీరభద్రారెడ్డి మాట్లాడుతూ మన జిల్లా తరపున 62 దేశాల నుంచి క్రీడాకారులు పాల్గొంటున్న వరల్డ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్‌లో జగన్, సునీల్ కుమార్ పాల్గొనడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్స్ క్లబ్ క్రీడాకారులు గణేష్, రమణ, రామకృష్ణ, రమేష్, జయరాజు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ క్రీడాకారునికి చేయూతనందిస్తున్న సభ్యులు

వల్లభ స్వామికి రూ.3.68 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతి గ్రామంలోని శ్రీశృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం వివిధ టిక్కెట్ల ద్వారా రూ.2,83,890, అన్నదానం విరాళాల ద్వారా రూ.74,354, కేశఖండన ద్వారా రూ.10,550 ఆదాయం సమకూరిందని ఇఒ పులి నారాయణమూర్తి తెలిపారు. యాత్రికులకు ఉదయం పులిహార ప్రసాదం, మధ్యాహ్నం మహాన్నదానం నిర్వహించామన్నారు. యాత్రికులకు ఆలయ చైర్మన్ కర్రి వెంకట జగదీశ్వరరావు, ధర్మకర్తలు, ఎంపిటి కుంచే బుచ్చిరాజు, అర్చకులు పెద్దింటి నారాయణచార్యులు, పురుషోత్తమాచార్యులు, ఆలయ సిబ్బంది కష్ణ, రమేష్, సత్యనారాయణ, స్వచ్ఛంద సేవకులు అంజనీ కుమార్, మార్కండేయులు, గ్రామస్తులు సహాయ సహకారాలు అందించారన్నారు.

సాయం అందిస్తున్న సభ్యులు

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఇటీవల అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డ కుటుంబాలను బిఎస్‌పై నాయకులు గొంప శివకుమార్ యాదవ్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా పార్టీ తరఫున బాధిత కుటుంబాలకు నెలకు సరిపడా బియ్యం నిత్యవసర వస్తువులు కూరగాయలు అందజేశారు. బాధిత కుటుంబాలకు భారత చైతన్య యోజన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వీరిని ప్రభుత్వం అంటే ఆదుకోవాలని పక్కా ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వియ్యపు రాము, కోరాడ సత్తిబాబు, మురుకుర్తి వినోద్, కుండల బాబ్జి, పాము రామకష్ణ, జోగ వీరబాబు ఉన్నారు.

యానాం వార్తలు

ఆర్థిక సాయం అందిస్తున్న చింతా వెంకన్న

యువతికి ఎన్నారై గణేష్ చేయూత

ప్రజాశక్తి - యానాం

కంటి చూపు కోల్పోయిన ఒక యువతికి అమెరికా నుంచి స్పందించిన యానాం వాస్తవ్యులు ఎన్నారై చింతా వెంకట గణేష్ చేయూతనిచ్చారు. ఐ.పోలవరం మండలం భైరవపాలెం గ్రామానికి చెందిన అంకాడి నాగూరికి పూర్తిగా కంటిచూపు కోల్పోవడంతో ఆపరేషన్ కొరకు శారదా విద్యానికేతన్ పిఇటి చింతా వెంకన్న ద్వారా రూ.25 వేల సాయం అందించారు. ఆపరేషన్‌కు రూ.10 లక్షల వరకు ఖర్చవుతుందని, ప్రతి ఒక్కరూ స్పందించి తనకు సాయం చేయాలని చింతా వెంకన్న కోరారు.

చిన్నారి విన్మయ్ శ్రీని అభినందిస్తున్న పాఠశాల సిబ్బంది

ఫ్యాషన్ వీక్‌లో నారాయణ విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి - యానాం

ఇండియా కిడ్స్ ఫ్యాషన్ వీక్ సంస్థ నిర్వహించిన కిడ్స్ ఫ్యాషన్ షోలో స్థానిక యానాం నారాయణ ఇ - టెక్నో పాఠశాల విద్యార్థిని ఎ.విన్మయ్ శ్రీ ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి పోటీల్లో ప్రతిభ చాటింది. ప్రోత్సాహకాన్ని, ప్రశంస పత్రాలను గెలుచుకుంది. ఈ సందర్భంగా ఎజిఎం శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ బలరాం మహంతి, ఇతర సిబ్బంది చిన్నారి విన్మయ్ శ్రీని అభినందించారు.

24న మున్సిపల్ వర్కర్స్ ధర్నా

ప్రజాశక్తి - పెద్దాపురం

మున్సిపాలిటీ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ఈ నెల 24న విజయవాడలో ధర్నా చేస్తున్నట్టు శనివారం మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎస్.శ్రీనివాస్, డి.క్రాంతి కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోగా కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని శాసనసభలో హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీలను అమలు చేయడం లేదన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి విజయవాడలో ధర్నా చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు వర్రె గిరిబాబు, శివకోటి అప్పారావు, సింహాచలం, సత్తిబాబు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సిఎం జగన్ ధ్యేయం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ప్రజాసంక్షేమమే సిఎం జగన్ ధ్యేయమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. శనివారం మంత్రి స్థానిక రూరల్ మండలం పరిధిలో సమనస, రంగాపురం బాబు నగర్ లో గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యులతో వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారికి ఇప్పటివరకు అందిన వివిధ సంక్షేమ ఫలాల లబ్ధిని తెలుసుకుంటూ ఆయన గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముందుకు సాగారు. ప్రతి ఇంటికి ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ ఫలాలను గణాంకాలతో సహా కుటుంబ సభ్యులకు ఆయన వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని సచివాలయ సిబ్బంది, ఆయా శాఖల అధికారుల ను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఛైర్‌పర్సన్ దంగేటి డోలామణి రుద్ర, స్థానిక జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి రామ్ గోపాల్, ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి బాబు, వైస్ చైర్మన్ బడుగు మేరీ శ్రీను, కో ఆప్షన్ మొసలి స్పర్జన్ రాజు, ఎంపిటిసి సభ్యుడు ఉడుం రామకష్ణ, డైరెక్టర్ కరేళ్ళ రమేష్, స్థానిక నాయకులు, గ్రామ వాలంటరీలు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


రంగాపురంలో ప్రజలతోమాట్లాడుతున్న మంత్రి విశ్వరూప్

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ చంటిబాబు

సచివాలయాల ద్వారా పాలన చేరువ

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

సచివాలయాల ద్వారా ప్రజలకు చేరువలో అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని కాండ్రేగుల, రామవరం గ్రామాల్లో రూ.40 లక్షల చొప్పున ఉపాధి హామీల నిధులతో నూతనంగా నిర్మించిన సచివాలయాలను ఆయన శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తున్నారన్నారు. సచివాలయం సిబ్బంది ద్వారా సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు అత్తులూరి నాగబాబు, తోట రవి, ఎఎంసి చైర్మన్ జనపరెడ్డి బాబు, కాండ్రేగుల సర్పంచ్ బొడిరెడ్డి చక్రరావు, వైసిపి నాయకులు ఒమ్మి రఘురామ్, తోట గాంధీ, ఇళ్ల అప్పారావు, వత్సవాయి సత్యనారాయణ రాజు, ఒంటిపల్లి రామన్న దొర ఉన్నారు.

5,23,877 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ

కాకినాడ : పిఎంజికెవై పథకం ద్వారా 5,23,877 మెట్రిక్ టన్నుల ఉచిత బియ్యాన్ని పంపిణీ చేసినట్టు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కాకినాడ డిపో మేనేజర్ ముత్యాలరావు, క్వాలిటీ మేనేజర్ నరేష్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎఫ్‌సిఐ రాష్ట్రానికి పిఎంజికె వై కింద 5,23,877 మెట్రిక్ టన్నుల ఉచిత బియ్యాన్ని పంపిణీ చేసిందన్నారు. దానికి ఫోర్టిఫైడ్ బియ్యాన్ని జోడించామన్నారు. ఆంధ్రప్రదేశలో 2021-2022 సంవత్సరానికి 55,607 అంగన్వాడీ కేంద్రాలకు ఐసిడిఎస్ పథకం కింద, 17 లక్షల మంది పిల్లలకు ఎండిఎం పథకం కింద పంపిణీ చేసినట్టు తెలిపారు. టిపిడిఎస్, పోషకాహార లోపానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి ఎఫిసిఐ చేపట్టిన వివిధ కార్యక్రమాలను ప్రచారం చేయాలని భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ ఆదేశాల ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవిబాబు, సత్యశివ, సిద్ధార్థ, సతీష్, రాజేష్ కుమార్, వర్మ, సౌజన్య, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కుందరాజు కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-గండేపల్లి

ఉప్పలపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, అడబాల కుందరాజు కుటుంబాన్ని శనివారం కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ పరామర్శించారు. కుందరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఆయన కుమారుడు ఉప్పలపాడు సర్పంచ్ అడబాల ఆంజ నేయులును పరామర్శించారు. వారి వెంట మరోతి శివ గణేష్, నక్క సత్తిబాబు కొండరాజు, పోతుల మోహన రావు, కోర్పు సాయి తేజ, అడబాల భాస్కరరావు, రేఖ బుల్లి రాజు, కంటిపూడి రామయ్య, రామకుర్తి మూర్తి పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న జ్యోతుల నెహ్రూ

ప్రథమ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
పిఠాపురం జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్
PITHAPURAM JOURNALIST WELFARE ASSOCIATION PITHAPURAM Regd No. 379/2022
వ్యవస్థాపక అధ్యక్షులు : వి.స్టాలిన్ కుమార్
పిఠాపురం. సెల్: 94912 23264
లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్
LITTLE STARS RURAL DEVELOPMENT TRUST Regd. No. 4/2023 PITHAPURAM
బొజ్జావారి తోట, పిఠాపురం-533 450, కాకినాడ జిల్లా

ప్రకటన

మహారాజశ్రీ కాకినాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

Succession O.P. No. 14/2023

Between:
YEDLA VARA LAKSHMI ...Petitioner
and
1) YEDLA INDIRA
2) YEDLA SEETHARAM
3) YEDLA AKARSHA
4) YEDLA SAI AKHIL ...Respondents

పై నెంబరు సక్సెషన్ O.P.లో Yedla Vishnu Prasad గారు చనిపోయినందున వారి పేరున గల కంపెనీ షేర్లు, మ్యూచ్యువల్ ఫండు యూనిట్లను తన పేరున మార్చుటకు సక్సెషన్ సర్టిఫికేట్‌ను ఇప్పించమని ఆయన భార్యగారైన పిటీషనర్ గారు కోరినందున ఎవరికి ఏవిధమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్ననూ **ది. 22-09-2023 తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట హాజరై స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ తెలుపుకొనవలసినదిగా ఈ ప్రకటన ఇవ్వబడినది. అట్లుకానిచో పై విషయమై ఎవరికినీ ఏవిధమైన అభ్యంతరములు లేవని భావించబడును.

జె.ఆర్.వి.యస్.వి. సాగర్
అడ్వకేట్, కాకినాడ.
సెల్: 9949228605
కాకినాడ.
ది.19-8-2023

CHANGE OF NAME

Iam a resident of Geddamvaripeta, H/o. Avidi Gram Panchayat, Kothapeta Mandal of Dr.B.R.Ambedkar Konaseema District with D.No.1-49. I hereby steted that my nane change as **GOLLAPALLI SUVARNA KUMARI, W/o. Ratnaraju (UID No. 7712 9911 9775)** w.e.f., 19-01-2016 instead of **YALLAMELLI SUVARNA KUMARI, D/o. Sundara Rao.** This is the information for change of my name.

GOLLAPALLI SUVARNA KUMARI
W/o. Ratnaraju,
Geddamvaripeta, Avidi,
Kothapeta Mandal,
Dr.B.R.Ambedkar Konaseema Dist.
Cell: 80087 59458

పేరు మార్పు

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, అవిడి గ్రామం, గెడ్డంవారిపేట, డో.నెం. 1-49, కాపురస్తురాలు అయిన నేను **యల్లమెల్లి సువర్ణ కుమారి, తండ్రి: సుందరరావు** అను పేరును ది.19-01-2016 వ తేదీ నుండి **గొల్లపల్లి సువర్ణ కుమారి (ఆధార్ నెం. 7712 9911 9775) భర్త: రత్నరాజు** గా మార్పు చేసుకున్నానని తెలియపరుస్తున్నాను.

గొల్లపల్లి సువర్ణకుమారి
భర్త: రత్నరాజు, గెడ్డంవారిపేట,
అవిడి గ్రామం, కొత్తపేట మండలం,
డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
సెల్: 80087 59458

దస్తావేజులు పోయినవి

కాకినాడ జిల్లా, కాజులూరు మండలం, కుయ్యేరు గ్రామం, డో.నెం. 5-144రు కాపురస్తులు తుటారపు చిన్నయ్య నాయుడు గారి కుమారుడు తుటారపు త్రిమూర్తులు, వయస్సు 40 సం॥లు అను వారికి తూటరపు చిన్నయ్య నాయుడు గారి కుమారుడు సూర్య ప్రకాశరావు, 35 సం॥లు గారి ద్వారా వ్రాయించి ఇచ్చుకొన్న క్రియ దస్తావేజు తాళ్ళరేవు సబ్ రిజిస్ట్రర్ ఆఫీసు 1వ పుస్తకం, 372 వాల్యూం, 182 టు 185 పుటలో డా.నెం.430/1994రు గా రిజిష్టరు కాబడి ఉంది. ఈ దస్తావేజులను కనకాలపేట నుంచి యానాం వెళ్లుచుండగా ది. 10-07-2023వ తేదీన మార్గంమధ్యలో పడిపోయినవి. కావున దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు తెలియపర్చవలెను.

నరహరిశెట్టి వీరబాబు
తండ్రి: నరహరిశెట్టి నాగేశ్వరరావు
డో.నెం.10-05-014, కనకాలపేట,
యానాం. సెల్: 78933 21536